# స్పందించిన మాతృత్వం

"ఉమ్మా — పాలు" అనే గోపన్న కేక.

"అంబా" అన్న గోవు అరుపు రెండూ ఒక్కసారి వినిపించేప్పటికి లక్ష్మికి మెలకువ వచ్చింది. కళ్లు నలుపుకుంటూ లేచి చూసేటప్పటికి సూర్యరశ్మి మెల్లగా కిటికీలలోంచి సాగి ముందుకు వస్తోంది. ఆ వెచ్చటి కిరణాలు తన మీదనుంచి ప్రసరించి సాగుతే లక్ష్మికి ఒక్కసారి తను చిన్నప్పుడు చేసే పనులు జ్ఞాపకానికి వచ్చాయి.

పెళ్ళిఅయ్యి కాపరానికి వెళ్ళేంతవరకు తాను రోజూ ప్రొద్దుటే లేచి, తెల్లవారక ముందే శుభ్రంగా తయారాయి. సూర్యుడు తూర్పు కొండల్లోంచి తొంగి చూస్తూంటే, తనతో దోబూచులాడుతున్నాడనుకొని, మెల్లగా చిన్న శ్లోకంతో అతని నాహ్వానించేది. ఆ ఆహ్వానాన్ని అందుకుంటూ బయటకొచ్చేవాడు సూర్యుడు. నమస్కరించేది. ఆశీర్వదించేవాడు.

తను కాపరానికి వెళ్ళింది. కారణమేమైతే నేం తను నిద్రనుంచి లేచే టప్పటికి తెల్లవార సూర్యుడు తనను వెచ్చటి తన కాంతితో ఆహ్వానించడం మొదలెట్టేవాడు. తను ఎన్నోసార్లు బాధపడేది. తను చిన్నప్పటి నుంచి, సూర్యునికి దండం పెట్టకుండా ఏ పనీ చేసేది కాదు. మరి యిప్పుడో... ఆ తృప్తి తక్కువ అయ్యింది. అది నిజంగా తనను నిలువుగా బాధపెట్టేదా అంటే అదీ లేదు. కాని క్రొత్త కాకుండా మనస్సులో ఓ మూల ఎక్కడో కలగా, లీలగా, మెదిలేది, మిగిలేది. ఎన్నోసార్లు వారితో చెప్పింది, తను తెల్లవారకుండానే లేచి సూర్యుని కాహ్వానం అందించడం అలవాటని, అందుకని అపని చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉందని; అది చేయకపోతే తనకు సంతృప్తి లేదని. 'దానికేం చేయమంటావని' వాదించగా, ఉదయమే లేచే ఉపాయం చెప్పమన్నాను. 'నే నెప్పుడు లేస్తానో నీకు తెలుసుగా' అన్నాడు... అవును... వారు నా కంటే ఆలస్యంగా లేస్తారు. మరి నన్ను నిద్రనుంచి లేపే వారెవరున్నారని?... అలాగని గడియారం కొన్నించింది... దాంతో రెండు రోజులపాటు నా మనస్సు కేకలేసి లేపడానికి ప్రయత్నించినా... తీరా నా నిద్రావస్థలో అది నాకు వినిపించనేలేదు. అంటే ఆ చప్పుడు నా కలవాటయి పోయిందన్నట్లయ్యింది... అదీగాక వారన్నాడు... 'ప్రొద్దున్నే ఏమిటీ న్యూసెన్సని' అది నా మనస్సును బాధపెట్టిం దన్నా, లేదన్నా ఒక్కటే... కారణం ఆ మర్నాటి నుంచి యింకే ఏదీ పడలా...

కాని నాకు మాత్రం ఓ మూల చిన్న బాధ ఉంటూ వచ్చింది... దాన్నిమించి భయం...

పదో నెల అంటూ తీసుకొచ్చింది అమ్మ యిక్కడికి. అప్పటికే నా కిక్కడి అలవాట్లే మిగిలిపోయాయి. అదీగాక ఏదో నెలలు దగ్గరవుతున్నకొద్దీ నాలో ఉద్రేకం, మమత, మందగించిపోయి ఎక్కువయినట్టుగా తోచింది. జీవితం బరువై పోయిందా అన్నట్టు అనుభూతి పొందని క్షణాలు లేకపోలేదు.

కాన్పుకు ఆస్పత్రి వసతని అమ్మ నన్ను ప్రసూతి ఆస్పత్రిలో చేర్చింది. అక్కడ వారి ఆప్యాయతతో కాలం త్వరగా గడిచింది. పిల్లవాడైతే 'భాను' అనీ, పిల్ల అయితే 'పద్మ' అనీ సూర్యునికి సంబంధించినటువంటి పేర్లు పెడదామనుకుంది. వారేమైనా వేరే

## శ్రీ భాస్కరం ప్రభాకరం

ఊహాలలో ఉన్నారా?"... ఉండి ఉండగా పైగా తానెన్నోసార్లు అన్నది. సూర్యునికి సంబంధించిన పేర్లు ఏలా ఉంటాయి అని... వారు అనేవారు 'చక్కగా ఉంటాయి'— అని... అందుకని తప్పక ఓ స్వప్నం కంటూ వీటికే తానో నిర్ధారణ కొచ్చింది.

కనురెప్పపాటులో అంతా అయిపోయింది. తనెంతో భయపడింది. 'తనెలా గట్టెక్కుతానా' అని. కారణం అమ్మ అంటూవుండేది ఆ నర్సమ్మలతో "ఏమోనమ్మా, మొదటి కాన్పు. స్వామి మేలు చాలా చేస్తే!" అమ్మ ఆదుర్దాకు అర్థం చాలా ఉంది. అనుభవం లేని వాళ్ళకు అన్నీ అశాంతి రాతే. అభ్యంతరాలే. 'మగ పిల్లవాడు' అన్నారు. తను మనసు నాట్యం చేసింది. "మరి లేదు" అంటూ ఇంకొకళ్ళన్నారు. 'ఎవరి సంగతో' అనుకుంది తను. 'పాపం' అంటూ వాళ్ళ మీద జాలిపడింది. తిరువాత పాపకోసం పక్క వెతుక్కుంది. పాప అక్కడ లేదు... ఒక్క నిముషం ఆలోచించింది. తన ప్రక్కనుండకుండా చేశారా?... ఎక్కడ పెట్టారో... ఆ ప్రక్కగా... మెల్లగా లేచి చూసింది. నర్సు వచ్చి తనను పలకరించకుండా పోయింది. మగో వస్తూవచ్చి... 'ఏలా ఉన్నావని నమ్మ మీరు?' అని అడిగింది. 'నా పాపేదీ?' 'ముందు మీ రెలా ఉన్నారో చెప్పండి!...' అడిగినదానికి అంతు తెలియటంలా... 'ముందు నా పాప ఏదో చెప్పండి'... నర్సు వెళ్ళిపోయింది. మా యింకా తేరుకోకుండా... ఆమె ఏ... అదుగో... 'కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ అమ్మ అడిగింది... 'ఏమమ్మా, ఎలా ఉంది?'... 'అమ్మా నా పాప ఏదీ?'... 'ఏం చెప్పనమ్మా' అంటూ నిట్టూర్పు కళ్ళనీళ్ళు తుడుచుకుంటున్న అమ్మ కళ్ళు చెప్పాయి... 'ఆ!' తన పాప నూరేళ్ళ నాళ్ళనిండి... మనస్సులో మాటలు లేవు... ఆలోచనలు లేవు. కాన్పు కష్టము అయిపోయింది... కళ్ళు వలితిగా ఆలోచనలు లేకుండా ఉన్నాయి. తిరువాత అమ్మ చెప్పింది 'పుట్టిన అరగంటలో' అని — నాకు నా పాపని చూసే యోగం లేకపోయినందుకు విచారించా, భగవంతుని... ఏమనుకొని ఏం లాభం....

రోజులు గడిచాయి... నా ఆరోగ్యం బాగుపడింది... మనసులో గాయం అలాగే ఉండిపోయింది... నిన్న నే ఆస్పత్రి నుంచి యింటికి తీసుకొచ్చారు.

సూర్యభగవానుడు తనను చూసి జాలిపడు తున్నాడు. తీక్షణత తగ్గిస్తూ మహోన్నతి ఆయనను మనసు పలకరించింది........

"అంబా" అంటున్న గోవు అరుపులో ఏదో కొత్తదనం, భయం కన్పిస్తోంది. ఎందుకో తెలీటం లేదు.

"ఇవాళ్ళనుంచి కొంచెం ఎక్కువ పాలు గావాలి." అంది అమ్మ.

"ఏం అమ్మా! చిన్నమ్మగారొచ్చారా?" అని అడుగుతున్నాడు గోపన్న తాత.

"అవును. పాలే ధారకం కాని."

"అవునమ్మా. పాపం!"

లక్ష్మి బయటకు చూసేప్పటికి అక్కడున్న గోపన్న పలకరించాడు:

"చిన్నమ్మా... కులాసాగా ఉన్నారా?"

"ఆ! బాగానే ఉన్నా... నువ్వు తాతా!"

"ఆ దేవుని దయ... అ!"

లక్ష్మి లోపలికి పోయింది. కాని వాళ్ళ మాటలు వినిపిస్తునే ఉన్నాయి.

"అమ్మ బాగా చిక్కిపోయిందమ్మ గారూ!"

"అవును — పాపం బెంగపడింది. ఆ పాప కోసం."

"ఏమిటోనమ్మా-అంతా ఆ దేవుని దయ... మొన్న గౌరి ఈనిందా.... ఒక్క రోజున్నాడో లేదో...కడుపు తీపమ్మా....చెడ్డ బెంగ పడిపోయింది గౌరి....దాన్ని చూస్తే నాకే జాలి వేస్తుంది. కాని ఏం చెయ్యను? గడ్డి పెయ్యతో కాలం గడుపుతున్నాను. కాని దానికి అప్పుడప్పుడు తెలుస్తుంటుంది. అల్లరి చేస్తుంటుంది."

లక్ష్మికి ఈ మాటలు వినగానే గౌరిమీద పెద్ద అభిమానం పుట్టుకొచ్చింది. ఆ అనుపులో "ఏదో" అనుకున్న బాధ యిదా? నోరు లేని జంతువు. ఎలా ఇంకో రకంగా బాధపడుతుంది? గోపన్న తనేం చేస్తోంది?

లక్ష్మి కళ్లు చెమ్మగిల్లాయి. కిటికీ దగ్గరికి వచ్చి నిలబడింది. చూస్తోంది గౌరివంక. చెదిరి పోతున్న చూపులు, మధ్యమధ్య అదిరిపోతూన్న గోపన్నను భయపెడ్తోంది. ఎల్లాగో ఓపికతో గోపన్న గడ్డి పెయ్యను ముందు పెట్టి పాలు తీస్తున్నాడు. అప్పుడప్పుడు మళ్ళీ గౌరి బెదురు చూపుతోంది. ఒక్కొక్కసారి పొదుగు ముట్టుకుంటే అదురుతూ ముందుకు పడుతోంది. పాలు తీయడం చాలా కష్టమై పోతోంది. కాని గోపన్న అన్నివిధాలా ప్రయత్నిస్తున్నాడు.

ముందుకొచ్చి చిన్నతాతు తీసుకు పోతూండగా అమ్మ అడుగుతోంది:

"యివాళ పాలిస్తుందా?"

"యిస్తుందిలే అమ్మా!"

"లోపల అది పాలమీదే ఆధారపడి ఉంది. యిదేమో పాపం యిల్లా బెంగెట్టుకుంది."

"లోకం తీరే యింతమ్మా. మనో పాప అమ్మ కడుపున పడితే గాని యీ గాయం మరిచి పోలేరు. అప్పటికైగాని తీరదు. అల్లాగే గౌరి కూడా మళ్ళీ దేవుని దయ...మళ్ళీ దూడ బాధ తీరడానికి దేవుడు కనికరిస్తే బాగుంటుంది."

"పాపం! మా అల్లుడు చాలా అమాయకుడోయ్!"

"అవును. చూశానుగదమ్మా."

"అందుకే, యిదీ ఎదురు రాదు గాని కళ్ళనీ కట్టుకుంటే మరి ఈ దిగులు ఎక్కువవుతుంది, అని నా భయం. అసలే పిచ్చి పిల్ల."

"అ! ఏం పాగనా కేదమ్మా! మళ్ళీ, వంద త్వరం ఈ నాటికి చిన్నమ్మగారి పిల్లోడ్ని నే నాడిస్తుంటాగా, అప్పుడు గౌరి తన పెయ్యను నాకుతూ పాలిస్తుంది అల్లరి లేకుండా."

యిద్దరూ నవ్వారు. గోపన్న వెళ్లి, గౌరి వెనక కట్టు తాడుతో కట్టేశాడు. గడ్డి పెయ్యి ముందుంచాడు. దాన్ని గౌరి నాకుతోంది—పాపం, తన పెయ్యే అనుకుని! మెల్లగా గోపన్న పాలు తీస్తున్నాడు.

దాన్ని చూస్తే లక్ష్మికి జాలి వేసింది. దాని బాధ దానికేం తెలుసు. ఏమో, ఏది న్యాయగారం తెల్పు. నిజంగా తన పెయ్యగనక ఉంటే గౌరి గొడవ చేసేదా? తనదే ననుకుందిప్పుడు. అందుకే అల్లరి లేకుండా పాలు తీసుకో నిస్తోంది. పాపం! గౌరిని చూస్తే జాలి పూర్తిగా పడేది లక్ష్మికి ఒక్కటే....స్థితిగతు లిద్దరివీ ఒక్కటే....కాని తేడా అల్లా ఒకరు నోరు గలవారు, మరొకరు నోరులేనివారు.

మళ్ళీ బెదిరింది ఆవు. గోపన్న చూశాడు "తప్పుడింకా ఉంది, దాంట్లో రుచికి బెల్లం కలిపాం రా నోజూ కాని గౌరి దాని వంకైనా చూడటంలేదు. గోపన్నకు చిరాకెత్తింది. ఒక్క దెబ్బ వేశాడు నడుంమీద. ఆ దెబ్బకు గౌరి బాధపడ్డదో లేదో గాని. గిరుక్కున నీళ్లు తిరిగాయి లక్ష్మి కళ్ళలో. "అయ్యో పాపం!" అనుకుంది. గౌరి తిరిగి గట్టిగా ఒక్కసారి గోపన్న వంక చూసింది. ఆ కళ్ళు చెమ్మగా, ఆశగా చూపుతున్నాయి. పైగా "నీ కేం తెలుస్తుంది నా కడుపుతీపు?" అన్నట్లుంది. గోపన్న బుజ్జగించాడు. గడ్డి పెయ్యను ముందుకు తోశాడు. "అన్యాయం చేస్తావా. నీ దాన్ని గాదా నేను—నన్ను మోసం చేయకు. నా పాప ఏమయింది?" అంటున్నట్లు చూసింది గౌరి. గోపన్న సమాధానం చెప్పలేక తల దించుకున్నాడు.

గౌరి గ్రహించింది. వెంటనే పట్టు తప్పించుకు ప్రశాంతంగా, విశ్రాంతికోసం, ప్రపంచంలోకి పోదామనుకుంది. గిలగిల తన్నుకుంది. వెనక కాళ్ళ బంధాలు వెళ్ళిపోలా! అక్కే తన పాపను తినను తినేసినట్లు కళ్ళంట నీళ్ళు పెట్టుకుంది. వెర్రిగా గోపన్న వంక చూసింది.

"చూడు గౌరీ! నువ్విలా అల్లరిచేస్తే ఏం చెయ్యను? లోపల అన్న చిన్నమ్మగారికి పాలు గావాలి. ఆ అమ్మ—నువ్వు, యిద్దరూ ఒక్క రకంగానే ఉన్నారు. ఆ అమ్మ నిన్ను చూసి జాలిపడుతోంది. నువ్వు ఆ అమ్మను చూసి జాలిపడవా?" అంటూ అన్నాడు గోపన్న.

లక్ష్మి యీ మాటలన్నీ వింటూంది.

గౌరి చూసింది ఒక్కసారి తిన్నగా యింటి వంక, తనకోసరి నున్నట్లు. తనను చూసి జాలి పడినట్లుగా వెంటనే నుంచుంది అల్లరి చేయకుండా గోపన్న పాలు తీస్తున్నాడు.

లక్ష్మి గుండెల్లో ఎవ్వరో గొడవ చేస్తున్నారు. నోరు లేనిదైనా ఎంత త్యాగం? చూడు నిజంగా ఆ మనస్సు ఎంత బాధ పడిందో తన స్థితి చూసినట్లుగా. తనేం చేయగలిగింది? నుంచుని చూస్తోంది. మహోన్నతకన్ను లైగా! యింకేమైనా చేయగలిగిందా? ఆహా!


ఎప్పుడూ క్షణమైనా చింతలేదు





అతడు లాక్టోజన్ మీద కావడమే కారణం. తల్లిపాలవలె పుష్టి కరమైనదేకాక తేలికగా లాక్టోజన్ అరుగుతుంది.

విశ్వసించండి
LACTOGEN
తల్లిపాలు ఇవ్వలేనప్పుడు

ఉచిత లాక్టోజన్ ఫోల్డర్ కు ఈ కూపన్ పూర్తిచేసి పంపండి.
నెస్లెల్స్ ప్రొడక్ట్స్ (ఇండియా) లి.
పోస్టు బాక్సు 396, కలకత్తా

పేరు ____________
చిరునామా ____________
____________



"అమ్మా నా పాప యేదీ" అంది లక్ష్మి

నిజంగా తనూ, గౌరీ ఒకే స్థితిలో ఉన్నా, గౌరి త్యాగం ఎక్కువ. లక్ష్మి గుండె కలవరపడింది.

గౌరి మనసులో పాప మెలిగుంటుంది. మళ్ళీ మనసు ఎక్కువయి ఉంటుంది. ఉండలేక పోయింది. దీనికి తోడుగా ఎక్కణ్ణుంచో 'అంబా' అంటూ అరుపు వినిపించింది. గౌరి గట్టిగా 'అంబా' అని అరిచింది. తన పాప అంటోందా అనుకుంటూ వెనక్కి తిరిగింది. కళ్ళలో ఆశ, ఆవేశం, ఆదుర్దా అగుపిస్తున్నాయి. ఆ తిరగడంతో గోపన్న చేతిలో గిన్నెకు తగిలి గిన్నె కిందపడింది. గిన్నెలో పాలు ఒక్క చుక్క మిగల్లా....

గోపన్న ఉగ్రుడయ్యాడు. ఏం చేస్తున్నాడో తెలుసుకున్నట్లు లేదు. పక్కనున్న కంకితాడుతో రెండుసార్లు గౌరి నడుం మీదా, కడుపు మీదా చరిచాడు — బాదాడు. గౌరి గట్టిగా అరిచింది. ఆ అరుపు లక్ష్మి గుండె కరిగించింది. కళ్ళ వెంబడి లక్ష్మికి తెలియకుండానే కన్నీళ్లు ఆగకుండా సాగాయి. ఏం చేస్తోందో లక్ష్మికి తెలుసో! తెలీదో!

పరుగున వెళ్ళి గోపన్న చేతిలో తాడు తీసుకుని ఒక్కసారి గోపన్నను కొట్టింది. గోపన్న 'అమ్మో!' అంటూ కిందపడ్డాడు. వెంటనే లక్ష్మి గౌరి వెనక కాళ్ళకున్న కట్లు విప్పింది. గౌరి 'అంబా' అంటూ అరుస్తూ పరుగెత్తింది. లక్ష్మి మనస్సు సంతోషించింది. వెంటనే జాలిపడింది. గౌరి పెయ్య కోసం, ఎక్కడో ఉన్నట్లు పోతోంది. దానికేం తెలుసు....ఊహు.

గోపన్న మెల్లగా లేచి కాళ్ళూ చేతులూ దులుపుకుంటున్నాడు.

"నీ పాలూ వద్దూ, నువ్వూ వద్దూ, ఫో." అంది లక్ష్మి గోపన్నను చూసి.

లక్ష్మి వెనుతిరిగింది. తన నీడవల్ల సూర్యుడు మళ్ళీ బయట పడ్డాడనుకుంది. ఎదురుగా అమ్మ నుంచుంది. ఆ చేతుల్లో పాలకోసం తెచ్చిన గిన్నెను భరించలేక వదిలించుకున్నాయి. తెల్లబోయి చూస్తోంది పాలగిన్నె. నీటిపొర కప్పగా కళ్ళతో చూస్తోంది అమ్మ— 'నా తల్లే!' అన్నట్లు. లక్ష్మి యివన్నీ చూసింది. తాను చేసిన పని గుర్తుకు తెచ్చుకుంది. తాను చేసింది మంచి పని. తన సోదరిని, గౌరిని ప్రపంచపు సంకెళ్ల నుంచి విడి చేసింది.

"అమ్మా" అంటూ లక్ష్మి అమ్మ ఒడిలో సడలిపోయింది.

"అంబా" అంటూ ఎక్కడినుంచో యింకా గౌరి అరుపు విన్పిస్తూనే ఉంది.

"గౌరీ!" అంటూ గోపన్న పరుగెత్తాడు.

"నా తల్లే!" అంటూ అమ్మ తన బంగారు బొమ్మను దగ్గరకి తీసుకుంది.

"పాపం! గౌరికో...గోపన్న ఉన్నాడు" అనుకుంది లక్ష్మి మనసు.

(తమిళ కథకు కృతజ్ఞత)